జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WARANGAL EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

వరంగల్ | గురువారం 18 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 135 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35559

శ్రీ పరాభవ నామ సంవత్సరం మాసం: జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:26 సూర్యాస్తమయం: 6:30 చంద్రోదయం: 8:34 చంద్రాస్తమయం: 9:48 తిథి: శుద్ధ చవితి రా. 12:02 వరకు, తదుపరి పంచమి నక్షత్రం: పునర్వసు సా. 4:37 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: వ్యాఘాతం రా. 10:59 వరకు, తదుపరి హర్షణం కరణం: వణిజ మ. 1:03 వరకు, తదుపరి భద్ర రా. 12:02 వరకు

Published from WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## విద్యార్థుల భవిష్యత్తుకు

# నాణ్యమైన విద్యే బలమైన పునాది



పాఠశాలల్లో మెరుగైన మౌళిక వసతులతోపాటు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

# ములుగు జిల్లాలో తొలి ప్రైవేట్ ఐటి కంపెనీ ప్రారంభం




గ్రామీణ యువతకు స్థానికంగానే ఐటి రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించాలి

అభివృద్ధి,ఉపాధి అవకాశాలు వికేంద్రీకరణ ద్వారానే ప్రతి ప్రాంతానికి చేరాలి

ములుగులో ఐటీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది

పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

# సిగ్నల్ లేక.. బుకింగ్ కాక..



యూరియా యాప్‌తో ఏజెన్సీ రైతుల ఆపసోపాలు

ఫోన్ సిగ్నల్స్ అందక తిప్పలు పడుతున్న అన్నదాతలు

మానుకోట జిల్లాలో సకాలంలో యూరియా అందక అవస్థలు

54 కొద్దిపాటి, ఐదు పూర్తిగా సిగ్నల్ లేని గ్రామాల గుర్తింపు

నేరుగా అందించాలంటున్న గిరిజన రైతులు

యూరియా యాప్‌తో ఏజెన్సీ రైతుల ఆపసోపాలు

# ములుగు జిల్లాలో తొలి ప్రైవేట్ ఐటి కంపెనీ ప్రారంభం

గ్రామీణ యువతకు స్థానికంగానే ఐటి రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించాలి

అభివృద్ధి,ఉపాధి అవకాశాలు వికేంద్రీకరణ ద్వారానే ప్రతి ప్రాంతానికి చేరాలి

ములుగులో ఐటీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది

పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు ఏజెన్సీ జిల్లాలో తొలిసారిగా ప్రైవేట్ రంగంలో ఐటి సంస్థ ఏర్పాటు కావడం సంతోషకరమని, గ్రామీణ ప్రాంత యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సాంకేతిక రంగంలో కొత్త భవిష్యత్తుకు దారులు వేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రియా ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ఇప్పటివరకు ఐటి రంగం ప్రధానంగా నగరాలకు మాత్రమే పరిమితమైందని,ఐటి అవకాశాలు గ్రామీణ,ఏజెన్సీ ప్రాంతాలకు కూడా చేరుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి అన్నీ ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండా వికేంద్రీకరణ జరిగితేనే మారుమూల ప్రాంతాల యువతకు సమాన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. శ్రియా ఇన్ఫోటెక్ సంస్థ గత ఒక సంవత్సరకాలంగా ములుగు ప్రాంత యువతకు వివిధ రంగాల్లో సాంకేతిక శిక్షణ అందిస్తూ,యాప్ డెవలప్‌మెంట్ వంటి ఆధునిక నైపుణ్యాలను నేర్పిస్తూ ముందుకు సాగుతోందన్నారు.స్థానిక అవసరాలకు అనుగుణంగా యాప్‌లను అభివృద్ధి చేసి వివిధ పాఠశాలలు,సంస్థలు, ఐటీ రంగానికి సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం సంస్థలో సుమారు 15 మంది యువత ఐటి రంగంలో ఉద్యోగాలు పొందడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ వంటి నగరాలకు మాత్రమే ఐటీ పరిశ్రమలు పరిమితం కాకూడదని,ములుగు, మంచిర్యాల,ఆసిఫాబాద్, ఆదిలాబాద్,భద్రాద్రి కొత్తగూడెం వంటి ప్రాంతాల్లో కూడా ఐటీ రంగం విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.నేటి సాంకేతిక యుగంలో ఎక్కడి నుంచైనా పని చేసే అవకాశాలు ఉన్నాయని,అభివృద్ధి, ఉద్యోగాల వికేంద్రీకరణ ద్వారానే సమాజంలో సమాన అభివృద్ధి సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. ములుగు జిల్లాలో ఇతర ఐటి సంస్థలు,కంపెనీలు స్థాపించడానికి ముందుకు రావాలని,పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలిపారు.శ్రియా ఇన్ఫోటెక్ వ్యవస్థాపకుడు రవికుమార్ రంగారి తీసుకున్న ఈ ముందడుగు అభినంద నీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో సంస్థ మరింత విస్తరించి మరెందరో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ,శ్రియా ఇన్ఫోటెక్ వ్యవస్థాపకుడు రవికుమార్, స్థానిక కౌన్సిలర్లు,ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

మెగా జాబ్ మేళాలు యువత జీవితాలకు కొత్త ఆశలకు నాంది

నైపుణ్యాభివృద్ధి -- ఉద్యోగ కల్పనతో యువతకు కొత్త భవిష్యత్

ఉద్యోగం సాధించిన యువత కుటుంబానికి ఆర్థిక బలాన్ని చేకూర్చాలి

మంత్రి సీతక్క



**ములుగు జూన్ 17 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, మెగా జాబ్ మేళాలు నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త ఆశలకు నాంది పలుకుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా ఇంచర్లలోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళా--2026 కార్యక్రమానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. ఉద్యోగం చేయాలనే సంకల్పంతో యువత నిరంతరం కృషి చేయాలని, వచ్చిన అవకాశాలను వదులుకొని సమయాన్ని వృథా చేస్తూ మత్తు పదార్థాల ఊబిలో చిక్కుకోకుండా గౌరవప్రదమైన జీవనాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. మేధో సంపత్తి పెంపొందించుకునేందుకు నిరంతరం శ్రమించాలని, జీవితంలో ఉన్నత ఆశయాలను సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో యువతకు ప్రత్యేకంగా వసతి గృహాలు ఏర్పాటు చేసి గ్రామీణాభివృద్ధి తదితర అంశాలపై ఉచిత శిక్షణ కార్యక్రమాలు అందించే ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తోందని అన్నారు. ములుగు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే యువత ఆర్థికంగా బలోపేతం కావాలని, ఉద్యోగ ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడటంతో పాటు జిల్లా అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు.ఉద్యోగం రాని వారు నిరుత్సాహపడవద్దని, వారికి మళ్లీ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. యువత ఇంటి వద్ద తల్లిదండ్రులకు వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాకెట్‌లా దూసుకుపోవాలని సూచించారు. ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలని, త్వరలో రాబోయే పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం జిల్లా యువతీ యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, మెగా జాబ్ మేళాకు సుమారు రెండు వేల మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారని తెలిపారు. జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన వారు శిక్షణ కాలాన్ని సమర్థవంతంగా పూర్తి చేసి అద్భుతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ప్రాంతీయ తారతమ్యం లేకుండా ఉద్యోగం వచ్చిన ప్రాంతానికి వెళ్లి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు. భవిష్యత్తులో నిరుద్యోగ యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ, యువత తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని అన్నారు. సమాజాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసం వైపు దృష్టి సారించాలని సూచించారు. ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుని బాధ్యతాయుత పౌరులుగా సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు, ఏఎస్పీ మనన్ భట్, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఇంచర్ల సర్పంచ్ కుమార్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యే బలమైన పునాది

పాఠశాలల్లో మెరుగైన మౌళిక వసతులతోపాటు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపాలిటీ పరిధిలోని జీవంతరావు పల్లిలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సిఆర్ఆర్ 2025 -26 నిధులు రూ. 29.50 లక్షలతో పిఆర్ రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి శంకుస్థాపన చేసి,ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య -- ప్రతి చేతిలో ఉచిత పాఠ్య పుస్తకాలు అనే లక్ష్యంతో జీవంతరావుపల్లి పిఎం శ్రీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు,సలహాలను పాటిస్తూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని అన్నారు.జీవితంలో లోపాలను,కష్టాలను చూసి నిరుత్సాహపడకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతలక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ యూనిఫాంలు,ఉచిత పాఠ్య పుస్తకాలు,అవసరమైన సకల సౌకర్యాలు,మెరుగైన వసతి కల్పిస్తూ విద్యా రంగాన్ని బలోపేతం చేస్తోందన్నారు.ప్రతి విద్యార్థి అందరిలో ఉత్తమంగా నిలవాలనే లక్ష్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా జీవితాన్ని తీర్చి దిద్దే శక్తిగా భావించి సమగ్ర అభివృద్ధి సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి,డిఈఓ సిద్ధార్థ రెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, స్థానిక కౌన్సిలర్లు,ప్రజాప్రతి నిధులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన మహిళ సమైక్య భవనానికి భూమి పూజ

గ్రామ అభివృద్దే నా లక్ష్యం

గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్



**ఎల్కతుర్తి జూన్ 17 (ప్రజాజ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామంలో నూతన గ్రామ మహిళ సమైక్య భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, ఎంపీఓ కే. కవిత హాజరై భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ అభివృదే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధికి సమైక్య భవనం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాల సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు స్వయం ఉపాధి కార్యాకలపాల నిర్వహణకు ఈ భవనం కేంద్రంగా నిలుస్తుందన్నారు. గ్రామంలోని మహిళలు మరింతగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని వారి సాధికారత కోసం గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, ఎంపీ ఓ కవిత తో పాటు ఎల్కతుర్తి మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ కోరే లావణ్య, వార్డు సభ్యులు గ్రామ వివో అధ్యక్షురాలు గొర్రె శ్రీలత, గ్రామ సిఏ. తాడూరి సుమలత, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబాల రమేష్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కడారి రాజారాం, గ్రామ మహిళలు ప్రజా ప్రతినిధులు అధికారులు మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యే బలమైన పునాది

పాఠశాలల్లో మెరుగైన మౌళిక వసతులతోపాటు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపాలిటీ పరిధిలోని జీవంతరావు పల్లిలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సిఆర్ఆర్ 2025 -26 నిధులు రూ. 29.50 లక్షలతో పిఆర్ రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి శంకుస్థాపన చేసి,ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య -- ప్రతి చేతిలో ఉచిత పాఠ్య పుస్తకాలు అనే లక్ష్యంతో జీవంతరావుపల్లి పిఎం శ్రీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు,సలహాలను పాటిస్తూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని అన్నారు.జీవితంలో లోపాలను,కష్టాలను చూసి నిరుత్సాహపడకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతలక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ యూనిఫాంలు,ఉచిత పాఠ్య పుస్తకాలు,అవసరమైన సకల సౌకర్యాలు,మెరుగైన వసతి కల్పిస్తూ విద్యా రంగాన్ని బలోపేతం చేస్తోందన్నారు.ప్రతి విద్యార్థి అందరిలో ఉత్తమంగా నిలవాలనే లక్ష్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా జీవితాన్ని తీర్చి దిద్దే శక్తిగా భావించి సమగ్ర అభివృద్ధి సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి,డిఈఓ సిద్ధార్థ రెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, స్థానిక కౌన్సిలర్లు,ప్రజాప్రతి నిధులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ల కోసం అధ్యాపకుల ఇంటింటి సందర్శన



**రాయపర్తి జూన్ 17 ప్రజా జ్యోతి** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రాయపర్తి మండలంలోని గ్రామాల లో బుధవారం పాఠశాల/కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచడం కోసం ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు ఇంటింటా తల్లిదండ్రుల కలిసి తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం, ఉచిత విద్య కోసం, సంక్షేమపతకాల కోసం, వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎండనక వాననక ఊరువాడ తిరుగుతూ అవగాహన కల్పిస్తున్న తీరు ప్రజలను ఆకట్టుకుంటుంది. మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం కళాశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రుల కలిసి తమ పిల్లలను నాణ్యమైన చదువు కోసం తమ పాఠశాలల్లోనే చేర్పించాలని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు ప్రభుత్వం కల్పిస్తున్న దాన్ని అల్పాహారం భోజనంతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత యూనిఫాములను కూడా అందిస్తున్నదని వారు తెలుపుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో అధ్యాపకులు బైరిసుధాకర్, లైబ్రేరియన్ సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**మెగా జాబ్ మేళాలు యువత జీవితాలకు కొత్త ఆశలకు నాంది**

**నైపుణ్యాభివృద్ధి -- ఉద్యోగ కల్పనతో యువతకు కొత్త భవిష్యత్**

**ఉద్యోగం సాధించిన యువత కుటుంబానికి ఆర్థిక బలాన్ని చేకూర్చాలి**

మంత్రి సీతక్క

**ములుగు జూన్ 17 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, మెగా జాబ్ మేళాలు నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త ఆశలకు నాంది పలుకుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

బుధవారం ములుగు జిల్లా ఇంచర్లలోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళా--2026 కార్యక్రమానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు.



ఉద్యోగం చేయాలనే సంకల్పంతో యువత నిరంతరం కృషి చేయాలని, వచ్చిన అవకాశాలను వదులుకొని సమయాన్ని వృథా చేస్తూ మత్తు పదార్థాల ఊబిలో చిక్కుకోకుండా గౌరవప్రదమైన జీవనాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. మేధో సంపత్తి పెంపొందించుకునేందుకు నిరంతరం శ్రమించాలని, జీవితంలో ఉన్నత ఆశయాలను సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో యువతకు ప్రత్యేకంగా వసతి గృహాలు ఏర్పాటు చేసి గ్రామీణాభివృద్ధి తదితర అంశాలపై ఉచిత శిక్షణ కార్యక్రమాలు అందించే ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తోందని అన్నారు. ములుగు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే యువత ఆర్థికంగా బలోపేతం కావాలని, ఉద్యోగ ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడటంతో పాటు జిల్లా అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఉద్యోగం రాని వారు నిరుత్సాహపడవద్దని, వారికి మళ్లీ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. యువత ఇంటి వద్ద తల్లిదండ్రులకు వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాకెట్‌లా దూసుకుపోవాలని సూచించారు. ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలని, త్వరలో రాబోయే పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం జిల్లా యువతీ యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, మెగా జాబ్ మేళాకు సుమారు రెండు వేల మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారని తెలిపారు. జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన వారు శిక్షణ కాలాన్ని సమర్థవంతంగా పూర్తి చేసి అద్భుతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ప్రాంతీయ తారతమ్యం లేకుండా ఉద్యోగం వచ్చిన ప్రాంతానికి వెళ్లి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు. భవిష్యత్తులో నిరుద్యోగ యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ, యువత తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని అన్నారు. సమాజాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసం వైపు దృష్టి సారించాలని సూచించారు. ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుని బాధ్యతాయుత పౌరులుగా సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు, ఏఎస్పీ మనన్ భట్, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఇంచర్ల సర్పంచ్ కుమార్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ 12 ఏళ్ల పాలన వ్యవసాయ రంగానికి స్వర్ణయుగం

**బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ తివారీ**

**మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రంలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు కార్యశాల**

**వరంగల్, జూన్ 17(ప్రజాజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని 12 ఏళ్ల పాలన దేశ వ్యవసాయ రంగానికి స్వర్ణయుగానికి నాంది పలికిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర (సంస్థాగత) ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ పేర్కొన్నారు. వరంగల్ జిల్లా మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రకృతి వ్యవసాయం -- రైతు కార్యశాల" లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన తివారీ, కేంద్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని పనిచేస్తోందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ ఎరువుల వినియోగం ద్వారా భూసారాన్ని కాపాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా కోట్లాది మంది రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందుతోందని, పీఎం ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ కార్డులు, ఈ-నామ్, నమో డ్రోన్ దీదీ వంటి పథకాల ద్వారా రైతులకు సాంకేతిక, ఆర్థిక భద్రత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ, మైక్రో ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ యువత వ్యవసాయాన్ని వ్యాపార అవకాశంగా మలుచుకుని అగ్రి-స్టార్టప్‌ల వైపు




అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. వరంగల్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, మెగా టెక్స్‌టైల్ పార్క్, రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, స్మార్ట్ సిటీ మిషన్, హృదయ్ పథకం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు, జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యుడు అజ్మీరా సీతా రామ్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, టి. రాజేశ్వర రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, వన్నాల వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి, నాగపురి రాజమౌళి గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాడ శ్రీనివాసరెడ్డి, జలగం రంజిత్, కుసుమ సతీష్, రత్నం సతీష్, సిద్ధం నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, గోగుల రాణా ప్రతాప్, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, మంజుల రెడ్డి, గందె నవీన్, సర్పంచ్ కన్నయ్య, రమ్య రాజు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఇక్కడి భూములు ఆక్రమిస్తే ఊరుకోం

**గిరిజనుల హెచ్చరిక**

**సర్వే నంబర్ 209 భూములపై వివాదం**

**చలో పూసూర్**

**గుడిసెలు వేయడానికి తరలిరావాలి.**

**ఏటూరునాగారం జూన్ 17 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి గణపురం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 209లో గల ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయని గిరిజనులు ఆరోపించారు. ఇటీవల కొందరు వ్యక్తులు ఆదివాసుల పేరుతో పత్రాలు సృష్టించి భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలోని గిరిజనులు, గిరిజనేతరులు కలిసి నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. దశాబ్దాలుగా సాగు, పశువుల మేత, సామూహిక అవసరాల కోసం వినియోగిస్తున్న భూములను కొందరు వ్యక్తులు ఆదివాసి సంఘాల ముసుగులో ఆక్రమించడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న భూములపై అక్రమ హక్కులు సృష్టించే వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టంతోనే భూముల పరిరక్షణఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అక్రమ ఆక్రమణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సర్వే నంబర్ 209లో జరుగుతున్న అక్రమాలపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి వాస్తవాలను



వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. భూమి వివాదం పేరుతో గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. "గిరిజనుల హక్కులను కాపాడాలి.. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

ఛలో పూసుర్‌పూసూరు లో గుడిసెలు వేస్తాంగిరిజనేతరుల భూములపై కన్నేసిన బడే సులోచన. పూసుర్ లోని బడే సులోచన 9 ఎకరాల భూమిలో గుడిసెలు వేయాలని పిలుపునిచ్చిన గండేపెల్లి సత్యంఏటూరునాగారం మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో గిరిజనులు,గిరిజనేతరులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని అన్నారు. ఏటూరునాగారంలో భూమి ఆక్రమణల వెనుక అక్రమ వసూళ్లు చేస్తున్న. బడే సులోచన అక్కడ ఇక్కడ సెటిల్మెంట్లతో పైసలు దండుకొని పూసుర్ లో 9 ఎకరాల భూమి ఆక్రమణ చేసిన భూమిలో గుడిసెలు వేయుట సిద్ధంగా కావాలని పిలుపునిచ్చారు. గిరిజనేతర్ల భూముల్లో అక్రమంగా గుడిసెలు వేసి ఆక్రమణలకు బడే సులోచన పాల్పడుతున్నారు. భయభ్రాంతులకు గురి చేస్తూ భూములపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో గండేపెల్లి సత్యం బడే సులోచన పూసుర్‌లోని 9 ఎకరాల భూమిలో గుడిసెలు వేయాలని గిరిజనులు గిరిజనేతరులకు నాయకులకు, అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు ఎవరు ఎన్ని చెప్పిన ఆగే ప్రసక్తి లేదని స్పష్టంగా తెలియజేశారు. కావున ఏటూరునాగారం మండల వ్యాప్తంగా గిరిజనులు గిరిజనేతరులు,అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గుడిసెలు వేయుటకు సిద్ధం కావాలని అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు.

# మహిళల ఉపాధి కోసం నిరంతర కృషి

**వస్త్ర పరిశ్రమలో స్థానిక మహిళలకే తొలి ప్రాధాన్యత**

**చల్లా ధర్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి.**

**పరకాల, జూన్ 17, (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణంలో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించి, వారికి అందుతున్న శిక్షణ, సౌకర్యాలు, ఉపాధి అవకాశాలపై అడిగి తెలుసుకున్నారు. శిక్షణా కేంద్రంలో అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించిన వారు, మహిళలకు మరింత నాణ్యమైన శిక్షణ అందించే దిశగా నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల సాధికారతకు ఉపాధి, ఆర్థిక స్వావలంబన ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పోచంపల్లి ఫౌండేషన్ కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు కుటుంబానికి అండగా నిలవడంతో పాటు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలుగుతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ఆ పరిశ్రమలో పరకాల నియోజకవర్గ మహిళలకు తొలి ప్రాధాన్యత దక్కేలా కృషి చేస్తున్నామని, అందుకోసమే ముందస్తుగా మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతి గ్రామంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళలు, పోచంపల్లి ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపనలో ప్రత్యేక పూజలు చేసిన రేవూరి

**మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్**

**పరకాల, జూన్ 17, (ప్రజాజ్యోతి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గత మూడు రోజులుగా అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరుగుతున్న శ్రీలక్ష్మి, భూలక్ష్మి సహిత బొడ్రాయి, పోచమ్మ, దుర్గమ్మ, మైసమ్మ గ్రామ దేవతల మరియు నాగేంద్ర, నవగ్రహ నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం ముగిసింది. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజు జరిగిన ముగింపు వేడుకలలో పాల్గొని,అనంతరం ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీలక్ష్మి, భూలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ, దుర్గమ్మ, మైసమ్మ దేవతా మూర్తులతో పాటు నాగేంద్ర,నవగ్రహ లకు ప్రత్యేక పూజలు చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్స్,సమన్వయ కమిటీ సభ్యులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ల కోసం అధ్యాపకుల ఇంటింటి సందర్శన

**రాయపర్తి జూన్ 17 ప్రజా జ్యోతి** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రాయపర్తి మండలంలోని గ్రామాల లో బుధవారం పాఠశాల/కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచడం కోసం ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు ఇంటింటా తల్లిదండ్రుల కలిసి తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం, ఉచిత విద్య కోసం, సంక్షేమపతకాల కోసం, వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎండనక వాననక ఊరువాడ తిరుగుతూ అవగాహన కల్పిస్తున్న తీరు ప్రజలను ఆకట్టుకుంటుంది. మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం కళాశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రుల కలిసి తమ పిల్లలను నాణ్యమైన చదువు కోసం తమ పాఠశాలల్లోనే చేర్పించాలని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు ప్రభుత్వం కల్పిస్తున్న దాన్ని అల్పాహారం భోజనంతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత యూనిఫాములను కూడా అందిస్తున్నదని వారు తెలుపుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో అధ్యాపకులు బైరిసుధాకర్, లైబ్రేరియన్ సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతన మహిళ సమైక్య భవనానికి భూమి పూజ

**గ్రామ అభివృద్దే నా లక్ష్యం**

**గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్**

**ఎల్కతుర్తి జూన్ 17 (ప్రజాజ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామంలో నూతన గ్రామ మహిళ సమైక్య భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, ఎంపీఓ కే. కవిత హాజరై భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ అభివృదే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధికి సమైక్య భవనం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాల సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు స్వయం ఉపాధి కార్యాకలపాల నిర్వహణకు ఈ భవనం కేంద్రంగా నిలుస్తుందన్నారు. గ్రామంలోని మహిళలు మరింతగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని వారి సాధికారత కోసం గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, ఎంపీ ఓ కవిత తో పాటు ఎల్కతుర్తి మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ కోరే లావణ్య, వార్డు సభ్యులు గ్రామ వివో అధ్యక్షురాలు గొర్రె శ్రీలత, గ్రామ సిఏ. తాడూరి సుమలత, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబాల రమేష్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కడారి రాజారాం, గ్రామ మహిళలు ప్రజా ప్రతినిధులు అధికారులు మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

వరద ముప్పుపై అధికారుల తక్షణ చర్యలు అవసరం

ఉర్సు బైపాస్ రోడ్డులో నీటి నిల్వ నివారణకు డ్రెయినేజీ ఏర్పాటు చేయాలి

కొల్లూరి యోగానంద్

**వరంగల్ సిటీ, జూన్ 17(ప్రజాజ్యోతి):** నగరంలోని 42వ డివిజన్ ఆర్టీఏ జంక్షన్ నుంచి ఉర్సు బైపాస్ రోడ్డుకు వెళ్లే మార్గంలో వర్షాకాలంలో ఏర్పడే వరద నీటి సమస్యపై సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే దృష్టి సారించాలని తెలంగాణ ఉద్యమకారుడు, రిషినంద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొల్లూరి యోగానంద్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రంగశాయిపేట, తెలంగాణ కాలనీ, లెనిన్ నగర్, సాయినగర్, వెంకటేశ్వర కాలనీ, వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు ఉర్సు బైపాస్ రోడ్డుపై చేరి తీవ్ర ఇబ్బందులకు కారణమవుతోందని తెలిపారు. రోడ్డు పక్కన బాక్స్ డ్రెయిన్ లేదా పక్కా కాలువ నిర్మిస్తే వరద నీరు సునాయాసంగా వెళ్లిపోతుందని పేర్కొన్నారు. అయితే కొందరు డ్రెయిన్ నిర్మాణం చేయకుండా చిన్న పైపులు ఏర్పాటు చేసుకోవడం వల్ల భారీ వర్షాల సమయంలో నీటి ప్రవాహం అడ్డంకులకు గురై రోడ్డుపై నిల్వ ఉండటమే కాకుండా సమీప నివాసాల్లోకి చేరుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బైపాస్ రోడ్డు పూర్తిగా జలమయమై ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గత ఏడాది ఈ సమస్యను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు ఇతర అధికారులు స్వయంగా పరిశీలించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ అంశంపై గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వరద నీరు, మురుగు నీరు బైపాస్ రోడ్డు నుంచి ఉర్సు గుట్ట వైపు మోరీ ద్వారా వెళ్లేలా తగిన చర్యలు చేపట్టాలని యోగానంద్ కోరారు.



# శ్రమనే నమ్ముకున్న మహోన్నత వ్యక్తి మండల రాములు

– అదనపు కలెక్టర్ వై.వి. గణేష్

**వరంగల్ సిటీ, జూన్ 17(ప్రజాజ్యోతి):** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట కురుమవాడలో దివంగత మండల రాములు మూడవ రోజు సంతాప సభను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్ హాజరై రాములు చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రాములు గొప్ప కష్టజీవి, అంకితభావం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. జీవితాంతం ఎవరి మీదా ఆధారపడకుండా తన కష్టాన్ని మాత్రమే నమ్ముకొని జీవించారని తెలిపారు. ఆయన అజం జాహీ మిల్స్‌లో కార్మికుడిగా 1991 వరకు సేవలందించి కుటుంబాన్ని ఆదర్శవంతంగా పోషించారని పేర్కొన్నారు. నేటి సమాజానికి మండల రాములు జీవితం స్ఫూర్తిదాయకమని, యువత ఆయన క్రమశిక్షణ, నిజాయితీ, శ్రమను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా ఇతరులకు వెలుగు నింపవచ్చని, అలాగే వైద్య పరిశోధనల అభివృద్ధి కోసం మృతదేహ దానం చేయడం కూడా గొప్ప మానవతా సేవ అని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సంతాప సభలో మండల పరశురాములు, యోగానంద్, మండల సీతారాములు, నరసింహరాములు, హరీష్, గుండు బాబురావు, కేడల ప్రసాద్, పరికిపండ్ల వేణు, కారేటి శంకర్ రావు యాదవ్, వాకుళాభరణం శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, కుమ్మరి కృష్ణమూర్తి, బత్తిని రవికుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# శివగంగేశ్వర మండప నిర్మాణానికి రూ.50,100 విరాళం

పెద్దమనసుతో ముందుకొచ్చిన మునుకుంట్ల రాములు

ఘనంగా సన్మానించిన స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు

**వరంగల్ సిటీ, జూన్ 17(ప్రజాజ్యోతి):** రంగశాయిపేట శివారులోని జక్కలొద్ది దామెర చెరువు వద్ద నిర్మాణంలో ఉన్న శివగంగేశ్వర దేవాలయం మండపం కోసం రిటైర్డ్ ఉపాధ్యాయుడు, దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ కార్యదర్శి మునుకుంట్ల రాములు రూ.50,100 విరాళంగా అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణకు, ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించేందుకు దేవాలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాల నిర్మాణం ఎంతో అవసరమని పేర్కొన్నారు. హిందూ సమాజానికి చెందిన ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు దేవాలయ నిర్మాణాలకు సహకరిస్తే ధర్మ పరిరక్షణ మరింత బలోపేతమవుతుందని అన్నారు. అలాగే ప్రభుత్వం కూడా శిథిలావస్థకు చేరిన పురాతన దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అంకతి రాజేందర్, ఉపాధ్యక్షులు తాడెం కుమార్, పస్తం భిక్షపతి, జక్కుల రాందేవ్, అప్పాల సత్యనారాయణ, మందాటి రవీందర్, అడ్డగట్ల జ్ఞానేశ్వర్, కాసర్ల భాస్కర్, మురికి రవి, వెంకన్న, ఆవునూరి రామన్న, కొమురయ్య, మురళి, కోటన్న సతీష్, మంద కిషన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే 2కె రన్

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 17, (ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లలో అవగాహన పెంచేందుకు గురువారం ఉదయం 7:00 గంటలకు 2కె రన్ నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లలో అవగాహన కోసం చేపట్టే ఈ కార్యక్రమాన్ని హనుమకొండ అదాలత్ సర్కిల్ లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ వరకు 2కె రన్ సాగుతుందని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించే ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.



# ?అక్షయ సంఘం సారథిగా అనుముల సుకన్య

**చెన్నారావుపేట జూన్ 17 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన అక్షయ మహిళా వ్యవసాయ పరపతి పరస్పర సహాయ సహకార సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షురాలిగా ఖాదర్‌పేట గ్రామానికి చెందిన అనుముల సుకన్య, ఎఫ్ఈవో కార్యదర్శిగా బాధవత్ చిన్ని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, మోగిలి వెంకట్‌రెడ్డి, కేతిడి వీరారెడ్డి, సర్పంచ్ గూడ సంధ్య మహేందర్, బండి హరీష్, పెంతల స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య సర్పంచ్ యాట సుధాకర్

**చెన్నారావుపేట జూన్ 17 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ?జల్లి స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం పి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ విద్యార్థులకు పుస్తకాలను అందజేసి మాట్లాడుతూ..ప్రభుత్వ బడుల్లో అర్హత గల ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య, కంప్యూటర్ శిక్షణ, ఉచిత యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం లభిస్తాయన్నారు. విద్యార్థులంతా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బడిబాట ద్వారా విద్యార్థుల చేరికలను పెంచాలని, విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రోత్సహిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఈర్య, పూర్వ విద్యార్థి మోహన్, ఉపాధ్యాయులు అశోక్, లక్ష్మయ్య, అనిత, బిక్షపతి, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గా చిట్యాల సోమన్న

**పాలకుర్తి జూన్ 17/ ప్రజా జ్యోతి /** వ్యవసాయ కార్మిక సంఘం లింగాల గణపురం మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా మూడోవ మహా సభలో జిల్లా నూతన అధ్యక్షులుగా పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యా ల సోమన్న ను ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగిం దని తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సోమన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వివిజి రాంజీ చట్టాన్ని అమలు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో పనులు దొరకని పరిస్థితి ఉందని. పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవ సాయ కూలీలకు రోజువారిగా 700 రూపా యలు చెల్లించాలని, ప్రస్తుతం తీసుకొచ్చిన నూతన చట్టాన్ని రద్దు చేయాలని, కేంద్ర ప్రభు త్వమే నేరుగా పాత పద్ధతి ప్రకారం 90% నిధు లు విడుదల చేయాలని, కార్మికులను ఇబ్బంది పెట్టే రెండుసార్లు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధ రించాలని కూలీలు పనిచేసే స్థలంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, గత మహాసభ నుండి నిర్వహించిన పోరాటాల ను సమీక్షించుకొని, భవి ష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబి స్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తూ, వ్యవసాయ కార్మిక సంఘం అన్ని గ్రామాల్లో విస్తరింప చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహిం చే పోరాటాల్లోవ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు.



# తహసిల్దార్ ను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**పరకాల, జూన్ 17, (ప్రజా జ్యోతి):** పరకాల తహసిల్దార్ తోట విజయలక్ష్మి తండ్రి, దివంగత తోట లింగం దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఖమ్మంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తోట లింగం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పర్నం మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి, సమన్వయ కమిటీ సభ్యుడు, మున్సిపల్ కౌన్సిలర్ పోరండ్ల వేణు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దివంగత తోట లింగం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలి

జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు

**మహాముత్తారం,జూన్ 17. ప్రజాజ్యోతి** మండలంలోని బోర్లగూడెం రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మరియు మహదేవపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీపాల్ ఫర్టిలైజర్ షాప్స్ డీలర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న తరుణంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని ఆదేశించారు. లూజు పతి విత్తనాలు, హెచ్ టి కాటన్ విత్తనాలు అమ్మరాదని ,ఎమ్మార్పీకి మించి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డ్ , నేమ్ బోర్డ్, ప్ సి లు మెయింటెన్ చేయాలని సూచించారు. విత్తనాలు,ఎరువులు కృత్రిమ కొరత సృష్టించరాదని ,యూరియా యాప్ ద్వారా మాత్రమే యూరియా ఎరువులు అమ్మకాలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనూష , వ్యవసాయ విస్తరణ అధికారులు శివకృష్ణ, శశివర్ధన్, ,డీలర్స్ పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లుల కోసం కిచెన్ షెడ్‌కు తాళం

**భీమదేవరపల్లి జూన్ 17 ప్రజా జ్యోతి :** పాఠశాలలు పునఃప్రారంభమైన రెండో రోజే విద్యార్థులు, ఉపాధ్యాయులకు చేదు అనుభవం ఎదురైంది. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో "అమ్మ ఆదర్శ పాఠశాల" పథకం కింద సుమారు రూ.7 లక్షల వ్యయంతో నిర్మించిన కిచెన్ షెడ్‌కు కాంట్రాక్టర్ దూడల సంపత్ ప్రమీల తాళం వేశారు. నిర్మాణ పనులకు సంబంధించిన రూ.3 లక్షలకుపైగా బిల్లులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో నిరసనగా ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. పనులు పూర్తయి చాలా కాలమైనప్పటికీ బిల్లులు విడుదల కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.



# బదిలీపై వెళ్తున్న అధికారులను ఘనంగా సన్మానించిన

ఎంపీడీవో కూచన ప్రకాష్, సిబ్బంది

**రాయపర్తి జూన్ 17 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో గత కొంతకాలంగా వివిధ శాఖలలో ఉద్యోగులుగా పనిచేసిన ఎంపీడీవో కిషన్ నాయక్ ఇతర ఉద్యోగులను బుధవారం రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనములో స్థానిక ఎంపిడిఓ కూచన ప్రకాష్ ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల సర్పంచులు వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు గత కొంతకాలంగా రాయపర్తి అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని బదిలీపై వెళ్లే గ్రామాల్లో ప్రజలకు మరింత మంచి సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది సర్పంచులు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కల్తీ విత్తన విక్రేతలపై చర్యలు తీసుకోవాలి.. ఎంసీపీఐ(యు)

**చెన్నారావుపేట, జూన్ 17 (ప్రజా జ్యోతి)** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులు నకిలీ, కల్తీ విత్తనాలు కొని మోసపోవద్దని ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి జన్ను రమేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలు పెరిగే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి, చూసి కొనుగోలు చేయాలన్నారు. కల్తీ విత్తనాలు అమ్ముతూ రైతులను అప్పులపాలు చేస్తున్న ఫర్టిలైజర్ షాపులపై అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాల లైసెన్సులను వెంటనే రద్దు చేయాలన్నారు. కొన్ని షాపుల్లో విత్తనాలను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ రేట్లకు అమ్ముతున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రమేష్ అధికారులను కోరారు.



# ?జల్లి తండాలో నూతన వీధి దీపాలు ఏర్పాటు

**?చెన్నారావుపేట జూన్ 17 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని జల్లి గ్రామపంచాయతీ 7వ వార్డు కొర్ర సువాలి వాడలో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ యాట సుధాకర్ తెలిపారు. తండా ప్రజలు రాత్రి వేళల్లో చీకటి కారణంగా పడుతున్న ఇబ్బందులను గమనించి, నూతన విద్యుత్ స్తంభాలకు గ్రామపంచాయతీ సిబ్బందితో వీధి లైట్లను అమర్చారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు కొర్ర మోహన్, గ్రామ పంచాయతీ సిబ్బంది దొంతరబోయిన రాజు, కాలపాక కృష్ణ, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ?చెన్నారావుపేట హైస్కూల్‌లో ఉచిత పుస్తకాల పంపిణీ



**చెన్నారావుపేట జూన్ 17( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు, ఎంఈఓ మానుపాటి పాపమ్మ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతిరోజూ పాఠశాలకు హాజరై క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్,రవి, ఉమాదేవి, రజిని, అనుపమ, శ్రీనివాస్ రెడ్డి, కౌశీర్, మంజుల, ఆఫీస్ సిబ్బంది రాజశేఖర్, సునీల్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న మంత్రి

## పట్టుదలతో సాధించిన ఎమ్మెల్యే



**వెంకటాపురం,జూన్ 17 (ప్రజాజ్యోతి) :** గత కొన్ని సంవత్సరాల నుండి వెంకటాపురం,వాజేడు మండలాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం భద్రాచలం పట్టణానికి వెళ్లాలంటే రహదారి మార్గం సరిగా లేక నరక వేదన అనుభవిస్తున్నారు.తప్పనిసరి పరిస్థితిలో భద్రాచలం వెళ్లాలంటే ఏటూర్ నాగారం-మణుగూరు మీదుగా భద్రాచలం వెళ్లాల్సి వస్తుంది.బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వెంకటాపురం మండల పర్యటనలో భాగంగా మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఇంటివద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న వెంకటాపురం ప్రజల కల నెరవేరబోతుందని అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంత్రి సీతక్క,నేను ఈ ప్రాంతంలో పర్యటించి నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాంత పరిస్థితులను ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని,ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిందని అన్నారు.వెంకటాపురం నుండి చర్ల వరకు రోడ్డు విస్తరణ,మరమ్మత్తుల కొరకు 44 కోట్లు,మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ కొరకు 17 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు.టెండర్ ప్రక్రియ పూర్తకాగానే వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.భద్రాచలం నియోజకవర్గంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల అదనపు కోటా పెంపుపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారీగా ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఏజెన్సీ ప్రాంత నియోజకవర్గాల అభివృద్ధి,సంక్షేమం కోసం ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరిస్తుందని అన్నారు.స్థానిక కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఈ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,నాయకులు గుండమల్ల కిరణ్,గాందెర్ల నాగేశ్వరరావు,డర్ర.రవి తదితరులు పాల్గొన్నారు.

# వెంచర్‌లో ప్లాట్లు కొంటున్నారా...?

**తస్మాత్ జాగ్రత్త!**

**పసుపు కుంకుమల భూమిని వెంచర్‌గా మార్చి విక్రయాలు చేస్తున్నారని ఆరోపణ**

**కోర్టులో కేసు కొనసాగుతుండగా సామాన్యులు మోసపోవద్దని బెడద వీరన్న హెచ్చరిక..**



**కురవి, జూన్ 17 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ నుండి కురవి వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ఓ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బెడద వీరన్న విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తమ ఉమ్మడి కుటుంబానికి చెందిన భూమిపై దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోందని తెలిపారు.బెడద నారయ్యకు సంతానం లేకపోవడంతో కుటుంబ పెద్దల నిర్ణయం మేరకు గుమ్మల్ల అరుణకు వివాహ సమయంలో మూడు ఎకరాల 20 గుంటల భూమిని పసుపు కుంకుమల కింద ఇచ్చినట్లు వివరించారు.అనంతరం ఆమె ఆచూకీ తెలియకుండా పోయిందని,ఆమె భర్త మరో వివాహం చేసుకుని ఆ భూమిని ఇతరులతో కుమ్మక్కై విక్రయించే ప్రయత్నాలు చేశాడని ఆరోపించారు.ఈ భూమి విషయంలో ఆర్డీఓ స్థాయిలోనూ,అనంతరం వరంగల్ జిల్లా కోర్టులోనూ 2011లో కేసులు దాఖలు చేసినట్లు తెలిపారు.తరువాత జిల్లాల పునర్విభజన అనంతరం మహబూబాబాద్ కోర్టులో కూడా కేసు కొనసాగుతోందని పేర్కొన్నారు.కేసు దాఖలు చేసిన తమ బంధువు మరణించడంతో కేసు డిస్మిస్ అయిందని, అయితే దానిని తమకు అనుకూలంగా తీర్పు వచ్చినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ఈ భూమికి సంబంధించిన పూర్తి ఆధారాలు,కోర్టు పత్రాలు, కలెక్టర్,ఆర్డీఓ,ఎమ్మార్వోలకు ఇచ్చిన ఫిర్యాదుల ప్రతులు తమ వద్ద ఉన్నాయని వీరన్న తెలిపారు.2020 నుంచి పలుమార్లు అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.ఇదే భూమిని వివిధ వ్యక్తుల పేర్లపై బదిలీ చేసి ప్రస్తుతం వెంచర్‌గా అభివృద్ధి చేస్తున్నారని ఆరోపించారు.కోర్టు వివాదంలో ఉన్న భూమిని ప్లాట్ల రూపంలో సామాన్య ప్రజలకు విక్రయించడం వల్ల భవిష్యత్తులో కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని హెచ్చరించారు.కుటుంబ వివాదం, కోర్టు కేసులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు పూర్తి స్థాయిలో రికార్డులు పరిశీలించకుండా ఎలాంటి ప్లాట్లు కొనుగోలు చేయవద్దని సూచించారు. "సామాన్య ప్రజలు తమ జీవిత పొదుపులతో ప్లాట్లు కొనుగోలు చేస్తారు.అలాంటి వారు మోసపోకుండా ముందస్తుగా హెచ్చరిస్తున్నాం" అని బెడద వీరన్న పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌లో కోల్డ్ వార్...



**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పరిణామాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన తరుణంలో.. కీలక నేతల మధ్య అభిప్రాయ బేధాలు ఒక్కొక్కటిగా బహిర్గతమవుతు న్నాయి. ఇటీవల మాజీ మంత్రి షబ్బీర్ అలీ చేసిన వ్యాఖ్యల దుమారం పూర్తిగా చల్లారకముందే.. తాజాగా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన 'హిట్లర్' వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ బహిరంగంగానే అసమ్మతి వ్యక్తం చేయడం ఇప్పుడు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.. పీసీసీ చీఫ్ క్లారిటీ ఇటీవల ఒక ప్రైవేట్ న్యూస్ ఛానల్ నిర్వహించిన టాక్ షోలో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్‌కు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. గతంలో బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాలనలో కొన్నిసార్లు హిట్లర్ లాంటి కఠిన నిర్ణయాలు కూడా అవసరమనే కోణంలో వ్యాఖ్యానించారు. దీనిపై యాంకర్ ప్రశ్నించగా పీసీసీ చీఫ్ ఏమాత్రం సంకోచించకుండా తన అసంతృప్తిని బయటపెట్టారు. "సీఎం రేవంత్ రెడ్డి చేసిన హిట్లర్ వ్యాఖ్యలతో నేను ఏకీభవించను. అది పూర్తిగా ఆయన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. హిట్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా ఒక క్రూరమైన నియంతగా.. విలన్‌గా భావిస్తారు. అలాంటి వ్యక్తిని ఎవరూ ఆదర్శంగా తీసుకోలేరు.. ఆయన చర్యలను సమర్థించలేం" అని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అంతేకాదు ఈ అంశంపై ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్టాన వర్గాల్లో కూడా అంతర్గతంగా చర్చ జరిగినట్లు ఆయన వెల్లడించడం విశేషం. గాంధీ సిద్ధాంతాలను నమ్మే కాంగ్రెస్ పార్టీలో ఇలా నియంతల ప్రస్తావన రావడం సరికాదనే భావన ఆయన మాటల్లో వ్యక్తమైంది. హైడ్రా చర్యలపై కీలక వ్యాఖ్యలు ఇదే ఇంటర్వ్యూలో హైదరాబాద్‌లో సంచలనం సృష్టిస్తున్న హైడ్రా పనితీరుపై కూడా మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నగరంలో చెరువుల పరిరక్షణకు.. అక్రమ నిర్మాణాల తొలగింపునకు హైడ్రా చర్యలు అవసరమేనని ఆయన అంగీకరించారు. అయితే అదే సమయంలో బాధితుల పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు. హైడ్రా చర్యల వల్ల పేదలకు లేదా ఎవరికైనా అన్యాయం జరిగిందని తన వద్దకు వస్తే, వారికి ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. కొన్ని సందర్భాల్లో క్షేత్రస్థాయిలో అధికారుల తొందరపాటు చర్యల వల్ల తప్పులు జరిగి ఉండవచ్చని.. అలాంటి వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారుప్రతిపక్షాల విమర్శలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయానికి భిన్నంగా రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి లాంటి పీసీసీ చీఫ్ బహిరంగంగా స్పందించడం ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీనిని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నేతలు అస్త్రంగా మార్చుకున్నారు. "ముఖ్యమంత్రి వైఖరి పార్టీ నేతలకే నచ్చడం లేదనడానికి ఇదే నిదర్శనం" అని గులాబీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు ఇటీవల కొన్ని మీడియా సంస్థల్లో తనపై వచ్చిన నెగెటివ్ కథనాల వెనుక కాంగ్రెస్ పార్టీలోని కొందరు కీలక నేతల హస్తం ఉందనే అనుమానంతో పీసీసీ చీఫ్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అప్పటి నుంచి ఆయన కొందరు ముఖ్య నేతలతో కాస్త దూరంగానే ఉంటున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో సాగుతోంది. మొత్తానికి షబ్బీర్ అలీ వ్యాఖ్యల వివాదం.. పీసీసీ చీఫ్‌పై మీడియా కథనాలు.. ఇప్పుడు రేవంత్ వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ ఓపెన్ స్టేట్‌మెంట్స్.. ఇవన్నీ తెలంగాణ కాంగ్రెస్‌లో 'కోల్డ్ వార్' నడుస్తోందనే అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో ఎలాంటి రాజకీయ మలుపులు తిరుగుతాయో చూడాలి

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పుస్తకాల పంపిణీ చేసిన సర్పంచ్.

బొల్లి జయంతి వెంకటకృష్ణ.



**బయ్యారం,,జూన్ 17. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యా సంవత్సరానికి శ్రీకారం చుడుతూ పాఠశాలలో జాయిన్ అయినా విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందించే పుస్తకాలను సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ చేతిలో మీద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కవిత,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సరస్వతి,ఉపాధ్యాయులు, రవీందర్,పద్మ,అంగన్వాడి టీచర్ ముకుందా,అంగన్వాడి ఆయ బుల్లి, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహపురం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణి చేసిన ఎంపిడివో.



**బయ్యారం,,జూన్ 17. ప్రజా జ్యోతి** వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో బయ్యారం మండలం లక్ష్మీనరసింహపురం ప్రభుత్వ పాఠశాలను ఎంపీడీవో దీపిక సందర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పానుగోతు వెంకన్న ఆధ్వర్యంలో ఎంపీడీవో దీపిక చేతుల మీదుగా ఒకటో తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ ఎంపీడీవో చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందించారు.అనంతరం పాఠశాలను సందర్శించి ప్రహరీ గోడ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని పిల్లలకు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేదే నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందుతున్న బెనిఫిట్స్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్,లక్ష్మి,ఉప్పలయ్య,పంచాయతీ సెక్రటరీ,అంగన్వాడి టీచర్స్ సునీత, విజయ,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన అధికారులకు ఘన వీడ్కోలు

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి జూన్ 17 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో బదిలీపై వెళ్లిన అధికారులకు,సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రైతు వేదికలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సుదీర్ఘ కాలం పాటు రాయపర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేసి వేలేరు మండలానికి బదిలీ పై వెళ్తున్న కిషన్ నాయక్( ఎంపీడీవో) కి మండల ప్రజా పరిషత్ సిబ్బంది పంచాయతీరాజ్ ఏ.ఈఈ,మిషన్ భగీరథ ఏ.ఈఈ మరియు పంచాయతీ కార్యదర్శిల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొని శాలువాలతో ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగామండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..బదిలీ అయిన అధికారుల సేవలు ఎనలేనివనీ కొనియాడారు, బదిలీ ఐ వెళ్తున్న గ్రామాలలో మరిన్ని సేవలు అందించాలని,ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య,మండల ముఖ్య నాయకులు ఏసి రెడ్డి శ్రీనివాసరెడ్డి,రెంటాల గోవర్ధన్ రెడ్డి, రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి మహబూబ్నగర్ గ్రామ సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి,పెరికేడు గ్రామ సర్పంచ్ తీగల సాయిలు,గట్టికల్లు గ్రామ సర్పంచ్ చెవ్వ హేమలత-కాశీనాథం,కొత్తూరు గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న-సంతోష్, మొరిపిరాల సర్పంచ్ రత్నాకర్ రెడ్డి, పాణ్య నాయక్ తండా సర్పంచ్ హిరణి-కిషన్ నాయక్, కొండాపురం సర్పంచ్ కనుకుంట్ల మంజుల-అశోక్ పానీష్ తండా సర్పంచ్ భూక్య పరమేష్, మండల యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్,ప్రవీణ్,నవీన్ నాయకులు ఆంగోతు చక్రు నాయక్,గుగులోతు యాకూబ్,జూమిలాల్, కిషన్ నాయక్,గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆత్మ చైర్మన్‌గా చిటమట రఘు నియామకం

మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన చిటమట రఘు



**ఏటూరు నాగారం జూన్ 17 ప్రజా జ్యోతి** ములుగు జిల్లా ఆత్మ చైర్మన్‌గా నియమితులైన చిటమట రఘు బుధవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క రఘు ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో జిల్లా ఆత్మ చైర్మన్ పదవిని అప్పగించినందుకు మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన చిటమట రఘు, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, ప్రభుత్వ పథకాలను గ్రామీణ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా జిల్లా డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్. నాయకులు గంపల శివ తో పాటు జిల్లా, మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిటమట రఘు గారికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆత్మ చైర్మన్‌గా ఆయన నియామకం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల నెరవేరుతుంది



హసన్ పర్తి , జూన్ 17(ప్రజాజ్యోతి): పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించిన నూతన గృహాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజుతో పాటు వరంగల్ పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామిరెడ్డి నూతన గృహాలను ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన జె ఆర్ స్కూల్ ప్రారంభోత్సవం



**ఏటూరునాగారం, జూన్ 17 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ 12వ వార్డు పరిధిలోని మానసపల్లి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన జె ఆర్.స్కూల్ భవనాన్ని స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందించడంలో ఇటువంటి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. అనంతరం పాఠశాల భవనాన్ని సందర్శించి తరగతి గదులు, విద్యా సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, గ్రామ పెద్ద ఎండి దావత్, మాజీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కూనూరు మహేష్ గౌడ్, వార్డు సభ్యులు కొయ్యల కృష్ణవేణి, కరణ్ చందు గాంధీ, ఎండి అజార్, పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యాభివృద్ధికి జె ఆర్ స్కూల్ ప్రారంభం మరో ముందడుగుగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ఖానాపురం/ జూన్:17 (ప్రజా జ్యోతి) ఖానాపురం మండల కేంద్రంలో యాదవ కుల బాంధవుల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సోనబోయిన స్వామి తన స్వంత స్థలంను వితరణ చేశాడు. అర్చకులు పర్వతపు శివప్రసాద్ శాస్త్రి వేద మంత్రాలతో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. యాదవ కుల పెద్దమనిషి జక్కుల సాయిలు, యాదవ కుల సంఘం గౌరవ అధ్యక్షుడు నూనెల కుమార స్వామి, అధ్యక్షుడు తోటకూరి రాజు, ఉపాధ్యక్షుడు భూష బోయిన శ్రవణ్, మరియు గ్రామంలోని వివిధ కుల సంఘాల పెద్దమనుషులు కోయగూరి కుమారస్వామి, ఉప్పు రాజు, వీరమల్ల శ్రీను, రెడ్డి నాగార్జున రెడ్డి, మల్యాల పోశెట్టి, గ్రామ సర్పంచ్ దాసరి రమేష్, ఏ ఎం సి వైస్ చైర్మన్, శాఖమూరి హరిబాబు, ఆత్మ డివిజన్ చైర్మన్ యడ్ల బిక్షం రెడ్డి,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ పరుచూరి సుబ్బారావు, వార్డు సభ్యులు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, శాఖమూరి ముఖేష్ చౌదరి, మచ్చిక అశోక్ గౌడ్ యాదవ కుల బాంధవులు, సంఘ బాధ్యులు తోటకూరికుమారస్వామి ,జుర్రు యాకయ్య, తొట్ల సాంబయ్య, జటంగి పెద్ద కుమార్, జటంగి చిన్న కుమార్, భూష బోయిన నాగయ్య, వీరబోయిన ముత్యాలు, మారబోయిన రాజేందర్, చిన్నాల సారంగం, నూనెల కొమ్మాలు, వీరబోయిన గంగయ్య, రాజ బోయిన రాజు, లక్ష్మణ్, రఘు, భూష బోయిన అయిల్ మల్లు, స్వామి, సోనబోయిన వినీల్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## పేరుకుపోతున్న సమస్యలు.. వెంటనే పరిష్కరించాలి

– సిపిఐ నాయకుడు అబ్దుల్ రషీద్

**మరిపెడ,జూన్17(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డికి బుధవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు.అనేక ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగకపోవడంతో ప్రజలు రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా అంగడి ఆవరణ ప్రాంతం డంప్‌యార్డ్‌ను తలపించే విధంగా చెత్త పేరుకుపోయిందని,అక్కడ ప్రభుత్వ ఆసుపత్రి ఉండటంతో రోగులు, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు.ఆ ప్రాంతంలో వీధి దీపాలు కూడా సరిగా పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా రామ్ విలాస్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,కొత్త తండాకు వెళ్లే రహదారి పనులను వేగవంతం చేయాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని తండాల్లో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను కూడా వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చెత్త సేకరణను క్రమబద్ధీకరించడం,పారిశుద్ధ్య పనులను మెరుగుపరచడం,వీధి దీపాలను మరమ్మతు చేయడం,అపరిష్కృత అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు.ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.



## నూకల నరేష్ రెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులు



**మరిపెడ,జూన్17(ప్రజాజ్యోతి):**దివంగత మహానాయకుడు నూకల నరేష్ రెడ్డి జయంతి సందర్భంగా బుధవారం మరిపెడలో ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,యువ నాయకుడు నూకల అభినవ్ రెడ్డితో కలిసి నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూకల నరేష్ రెడ్డి ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, అలువాల ఉపేందర్ ప్రజాపతి,గంధసిరి భిక్షపతి,చెన్నూరు మహేష్,విజయ్,దూగుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మడ్డి.చంద్రయ్యాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్.

కురవి, జూన్, 17,(ప్రజాజ్యోతి),టీయూడబ్ల్యూజే ఐజేయు సిరోలు మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న గౌడ్, నాన్నగారు గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతుండగా వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని మనో ధైర్యాన్ని ఇచ్చారు. నాన్నని జాగ్రత్తగా చూసుకోవాలి వ్యాయామం చేయించాలి అని పలు సూచనలు చేశారు.



## రఘునాథపల్లి మండలంలోవిద్యుత్ ప్రమాదంఘటన

**రఘునాథపల్లి, జూన్ 17 ( ప్రజాజ్యోతి)** రఘునాథపల్లి మండలం ఫతేషాపూర్ గ్రామంలో వ్యవసాయ పొలం దగ్గర ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. గేదె సుమారు 1 ఒక లక్ష రూపాయలు ఉంటుంది అని రైతు గడ్డం కొమురయ్య అంటున్నారు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చాలా కిందికి ఉండడం వల్ల విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే గేదె చనిపోయిందని రైతు అంటున్నారు ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ ఇప్పించవలసిందిగా కోరుతున్నారు



## పోచంపల్లి ఫౌండేషన్ కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాల పరిశీలన..

**పరకాల, జూన్ 17 (ప్రజాజ్యోతి)** పరకాల మండలంలోని అలియాబాద్ గ్రామంలో పోచంపల్లి ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ శతరాశి సనత్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి సాధించేలా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కుట్టుమిషన్ శిక్షణలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని మహిళలకు సూచించారు. మహిళా సాధికారతకు పోచంపల్లి ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, శిక్షకులు, శిక్షణార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు



## బచ్చన్నపేట ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ ల పంపిణీ

**బచ్చన్నపేట జూన్ 17 ప్రజా జ్యోతి** బచ్చన్నపేట జడ్.పి.ఎస్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో దాతల సహాయంతో ఉచిత నోట్ బుక్స్, బ్యాగులు,పెన్నులు,పెన్సిళ్లు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు పాల్గొని విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లత,హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి,రాజమౌళి, నర్సిరెడ్డి, యాదగిరి,కృష్ణమోహన్,మల్లారెడ్డి, స్కూల్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

**నర్మెట్ట, జూన్ 17 (ప్రజాజ్యోతి)** : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేస్తున్న ఉచిత నోటు బుక్కులు, పుస్తకాల పంపిణీల భాగంగా బుధవారం నర్మెట్ట తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్మెట్ట గ్రామ సర్పంచ్ గోపగొని శ్రీధర్ గౌడ్ హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్ అండ్ టెక్స్టుబుక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ రాధిక, పాఠశాల ప్రిన్సిపాల్ పుష్ప కుమారి, పాల్గొని విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతను వివరించి, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## పేదల గ్రామీణ వైద్యుడు సాంబన్న.!

ఆర్ఎంపీ,పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్

**మల్హర్,ప్రజాజ్యోతి. జూన్ 17** నిరుపేద ప్రజల గ్రామీణ వైద్యుడు ఎరుకొండ సాంబన్నని,ఆయన అందించిన సేవలు మరువలేనివని ఆర్ఎంపీ,పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్,జిల్లా నాయకుడు జంబోజు రవిందర్ అన్నారు.సాంబయ్య అనారోగ్యంతో మృతిచెందారు.బుధవారం సాంబయ్య స్వగ్రామం జంగెడులో పెద్దకర్మ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కుమార్ యాదవ్,రవిందర్ హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సాంబయ్య ఆర్ఎంపీ సంఘానికి,నిరుపేద ప్రజలకు అందించిన సేవలు చాలా గొప్పవని కొనియాడారు.ఆయన అకాల మరణం సంఘానికి తీరని లోటన్నారు.



## సామూహిక అక్షరాభ్యాసం

**కొడకండ్ల, జూన్ 17 ( ప్రజాజ్యోతి)** : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీపీఎస్ హరిజనవాడ కొడకండ్ల పాఠశాలలో 1వ తరగతిలో చేరిన పిల్లలందరికీ సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడకండ్ల సర్పంచ్ దూలం మమతా సతీష్ గౌడ్, పాఠశాల హెచ్ఎం కె.శోభ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వార్డు మెంబర్లు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొని పిల్లలందరూ బాగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని తెలపటం జరిగింది.



## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో సమీక్షా సమావేశం

వైద్య సిబ్బందికి సూచనలు చేసిన డాక్టర్ క్రాంతి కుమార్

**వెంకటాపురం,జూన్ 17 (ప్రజాజ్యోతి) :** వర్షాకాలం మొదలైనందున గ్రామాలలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు సమన్వయంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోరం క్రాంతికుమార్ అన్నారు.బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..14 సంవత్సరాలు నిండిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కొరకు ముందస్తుగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించాలని అన్నారు.ఒక టీకా మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచంలా ఉంటుందని టీకా యొక్క ప్రయోజనాల గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు.అనంతరం వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లతో మాట్లాడుతూ..వారానికి రెండు రోజులు మంగళవారం,శుక్రవారం గ్రామాలలో ఫ్రైడే,డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని,మురికి కాలువలలో తిమోపాస్ మందు చల్లించాలని తెలిపారు.ఈనెల 28న పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,వైద్య సిబ్బంది సమన్వయం పాటించి ఒకరోజు ముందుగానే గ్రామాలలో ప్రజలకు సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి భాస్కర్,పీహెచ్ఎన్ ఏకమ్మ,హెచ్ఈవో కోటిరెడ్డి,హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు,ఆరోగ్య మందిర్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

**వెంకటాపురం జూన్ 17 (ప్రజాజ్యోతి)** :నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా బుధవారం వెంకటాపురం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ సన్నీ,పాఠశాల ఏఏపిసి అధ్యక్షులు స్వరూపరాణి,ఏపీసి సభ్యులు అరుణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవివి సత్యనారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం కల్పిస్తామని,ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత గుణాత్మక విద్యను అందిస్తామని తెలియజేశారు.



## సిద్దుల గుట్ట చైర్మన్ గా ఈదులకంటి వెంకట్ రెడ్డి నియామకం

ఈనెల 19 సిద్దులగుట్ట డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవానికి ఎంపీ చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి, ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధనవంతి రాక.

**బచ్చన్నపేట జూన్ 17 ప్రజా జ్యోతి** పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి పదవులు అవే వస్తాయని మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ అన్నారు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సిద్దలగుట్ట డైరెక్టర్లల వివరాలను వెలుపరిచారు సిద్దుల గుట్ట చైర్మన్ గా ఈదులకంటి వెంకట్ రెడ్డి, నియమితులయ్యా డైరెక్టర్లుగా పుట్ట నరసింహులు, ఎలుకట్టే శాంతయ్య, దాచేపల్లి రాజయ్య,మిలాపురం జలంధర్, దామెర సురేష్,శ్రీపతి ప్రభాకర్, పర్దే సత్తయ్య,కందుకూరు సందీప్,మండలోజు కృష్ణమూర్తి, చిక్కుడు మల్లేశం,జ్యోతి ఉమాపతి,దాతల కోటలో భీమ్ రెడ్డి కవిత, పేర్లు ఖరారయ్యాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షురాలు లాకావత్ ధనవంత్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 19వ తేదీన ప్రమాణ స్వీకారానికి ప్రజలు కార్యకర్తలు నాయకులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట సర్పంచి ఆల్వాల నర్సింగరావు, జంగిటి విద్యనాథ్, నల్లగొని బాలకిషన్ గౌడ్, దత్తరపు నరేష్, జ్యోతి భాస్కర్, ఆగయ్య దేవరకొండ రమేష్,నల్ల మల్లయ్య,భైరగోని వెంకటయ్య,నర్సిరెడ్డి,జ్యోతి భాస్కర్,గౌస్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గబ్బెట ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

-పాఠ్యపుస్తకాల పంపిణీ ఒకే రోజు 25 అడ్మిషన్స్




**రఘునాథపల్లి, జూన్ 17( ప్రజాజ్యోతి)** రఘునాథపల్లిమండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, యువజన సంఘాల సభ్యులు అందరూ ఉమ్మడిగా చేసిన కృషి ఫలితంగా ఒకటే రోజు 25 మంది విద్యార్థులు నూతనంగా ప్రవేశం పొందడం విశేషం. జిల్లాలోని రఘునాథపల్లి మండలం గబ్బెట ప్రాథమిక పాఠశాలలో ఈ విశేషం చోటుచేసుకుంది. రెండు రోజుల క్రితం ఉదయం వేళల్లో ఉపాధి పనులు జరుగుతున్న చోట కూలీల వద్దకు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు ఉమ్మడిగా కలిసి వెళ్లి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు తాము విద్యాబుద్ధులు నేర్పుతామని ఉపాధ్యాయులు హామీ ఇచ్చారు. దీంతో పలువురు గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. అంతేకాకుండా బుధవారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ రెడ్డి, సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర, పలువురు వార్డు సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ యాదలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు కే.సునంద, ఉపాధ్యాయులు థామసమ్మ, విజయ మేరీ, ఉమాదేవి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 19న ఏఐకేఎంఎస్ మండల మహాసభ

**జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన మండల ప్రధాన కార్యదర్శి బుర్కా బుచ్చిరాములు**

**కొత్తగూడ, జూన్ 17 ప్రజాజ్యోతి** అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ఈనెల 19న కొత్తగూడ మండల కేంద్రంలోని పాలడుగు కృష్ణ స్మారక భవనంలో మండల మహాసభను నిర్వహించనున్నట్లు ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బుర్కా బుచ్చిరాములు తెలిపారు. బుధవారం స్థానిక సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బుర్కా బుచ్చిరాములు



మాట్లాడుతూ.. దేశానికి వెన్నెముకైన రైతాంగం ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను ప్రభుత్వం సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మార్కెట్లో సన్న రకం వరి సాగుకు పెట్టుబడి వ్యయం అధికమవుతున్న దృష్ట్యా, ప్రభుత్వం ప్రత్యేక బోనస్ ప్రకటించి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని బుచ్చిరాములు కోరారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కూలీల సంక్షేమానికి కూడా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల సాధనలోనూ, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలోనూ ఈ మహాసభ కీలక వేదిక కానుందని ఆయన పేర్కొన్నారు. ఈ సభకు మండలంలోని రైతులు, కూలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గజ్జి సోమన్న, గట్టి వెంకన్న, కల్తి వెంకన్న, జంగ సదయ్య, భూక్య శంకర్, ఉడుత వెంకన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రతుకుదెరువు కోసం చేపట్టిన గౌడ వృత్తి...
# బ్రతుకులనే బలితీసుకుంటోంది - గోపా డివిజన్ అధ్యక్షులు

**వేముల మల్లేశం, భాదిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా వెంటనే అందించాలి - సమ్మిగౌడ్**

**3 రోజుల్లో ముగ్గురు గౌడన్నల బ్రతుకుల్లో విషాదం బాధాకరం సమ్మిగౌడ్ చిలువేరు**

**ఇంటావిడ తాళి చేతిలో పట్టుకొని గౌడన్న కోసం ఎదురుచూపు నరకం - కేజీకెఎస్ మోడెం వెంకటేశ్వర్లు**





**కేసముద్రం, జూన్ 17(ప్రజాజ్యోతి):**కేసముద్రం మండలంలో వరుసగా జరుగుతున్న గీత కార్మికుల ప్రమాదాలు గౌడ కుటుంబాలను తీవ్ర ఆందోళనకుగురిచేస్తున్నాయని గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతుకుదెరువు కోసం చేపట్టిన గౌడ వృత్తి నేడు బ్రతుకులనే బలి తీసుకుంటోందని అన్నారు. కుటుంబ పోషణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి తాటి చెట్లను నమ్ముకొని జీవనం సాగిస్తున్న గౌడన్నలు అదే తాటి చెట్ల కారణంగా ప్రాణాలు కోల్పోతుండటం అత్యంత బాధాకరమన్నారు. తమ భర్తలు పొద్దున వృత్తి రీత్యా బయటకు వెళ్లిన వాళ్ళు తిరిగి నవ్వుతూ ఇంటికి వచ్చే వరకు తాళి చేతిలో పట్టుకొని చూసే వాళ్ళ ఎదురుచూపులు మాటల్లో వర్ణించిలేనివని ఆవేదన వ్యక్తం చేసారు.. గత కొద్ది రోజుల వ్యవధిలోనే కేసముద్రం మండలంలో చోటుచేసుకున్న వరుస ప్రమాదాలు పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తున్నాయన్నారు. కేసముద్రం గ్రామానికి చెందిన ఉట్కూరి శ్రీనివాస్ గౌడ్ తాటిచెట్టుపైనుంచి కిందపడటంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో పాటు మెదడులో రక్తం గడ్డకట్టిందని, చేతులు, కాళ్లు విరిగిపోయి ప్రస్తుతం హన్మకొండలోని ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. అలాగే ఇంటికన్నె గ్రామానికి చెందిన సార రాజు తాటిచెట్టుపై నుంచి కిందపడటంతో వెన్నెముక, పక్కటెముకలు విరిగి తీవ్ర గాయాలపాలై మంచానికే పరిమితమై చికిత్స పొందుతున్నారని అన్నారు. ఇక తాజాగా కల్వల గ్రామానికి చెందిన వేముల మల్లేశం తాటిచెట్టుపై నుంచి జారిపడి మృతి చెందడం గౌడ సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన ఆయన, పంచనామా ప్రక్రియ పూర్తయ్యే వరకు అక్కడే ఉండి కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబ పోషణ కోసం పనికి వెళ్లిన వ్యక్తి తిరిగి శవంగా ఇంటికి చేరడం హృదయ విదారకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్, మోడెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "ఉదయం కుటుంబం కోసం పనికి వెళ్లిన గౌడన్న సాయంత్రానికి క్షేమంగా ఇంటికి చేరుతాడో లేదో తెలియని పరిస్థితి ఏర్పడింది. ప్రకృతి ఇచ్చిన తాటి చెట్టును నమ్ముకొని తరతరాలుగా జీవిస్తున్న గౌడన్నలు, నేడు అదే తాటి చెట్లపై ప్రాణాలు కోల్పోతున్నారు. పూట గడవాలంటే చెట్టు ఎక్కాలి... ప్రాణం దక్కాలంటే అదృష్టం ఉండాలి అనే పరిస్థితి గౌడ కుటుంబాలను వెంటాడుతోందని ఆవేదన వ్యక్తం చేసారు..మృతి చెందిన వేముల మల్లేశం కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారి కుటుంబానికి తక్షణ సహాయం కింద ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 10 లక్షల ఎక్సగ్రేషియా ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కొరారు.. అలాగే ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న ఉట్కూరి శ్రీనివాస్ గౌడ్ మరియు సార రాజులకు 5 లక్షల ఎక్సగ్రేషియా తోపాటు వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వం భరించి మెరుగైన వైద్యం అందించాలనికోరారు.

ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతి గీత కార్మికుడికి నాణ్యమైన సేఫ్టీ బెల్టులు, భద్రతా పరికరాలు, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా అందించాలని డిమాండ్ చేశారు. తాటి చెట్లు ఎక్కే కార్మికులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. తాటి చెట్ల ఎత్తును తగ్గించే విధానాలతో పాటు ఆధునిక గీత పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు.

గౌడ సంఘం తరపున గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి గీత కార్మికుడు భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించేలా చైతన్యం తీసుకువస్తామని చిలువేరు సమ్మయ్య గౌడ్ తెలిపారు. గౌడ కుటుంబాల భద్రత కోసం సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు..

# డోర్నకల్‌లో పెట్రోల్ బంక్, వాటర్ ప్లాంట్ ప్రారంభం.

**వినియోగదారులకు నాణ్యమైన సేవలందించడమే లక్ష్యం.**

**ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**

**డోర్నకల్ జూన్ 17 ప్రజా జ్యోతి:-** డోర్నకల్ పట్టణంలో మౌలిక సదుపాయాలు, ప్రజా సేవల రంగంలో మరో ముందడుగు పడింది. స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన వామిక ఇండియన్ పెట్రోల్ బంక్‌తో పాటు వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే ఏ వ్యాపార సంస్థకైనా బలమని పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడం ద్వారా ఫిల్లింగ్ స్టేషన్లు మంచి గుర్తింపు పొందగలవని అన్నారు. అలాగే స్వచ్ఛమైన తాగునీటి అందుబాటు ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమని పేర్కొన్నారు.





పట్టణ శివారులో మాజీ జెడ్పీటీసీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం స్వరూప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వామిక ఇండియన్ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, అనంతరం 15వ వార్డు కౌన్సిలర్ గారా రమేష్ ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రజలకు అంకితం చేశారు.

డోర్నకల్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు అవసరమైన ప్రతి సౌకర్యాన్ని అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్‌బాబు, వైస్ చైర్‌పర్సన్ మాదా లావణ్య శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా డైనింగ్ హాల్.. మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థుల తిప్పలు!

**కొత్తగూడ, జూన్ 17 ప్రజాజ్యోతి** ఒకవైపు ప్రభుత్వం 'బడి బాట' అంటూ విద్యార్థులను పాఠశాలలకు ఆహ్వానిస్తుంటే, మరోవైపు మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం పోగుళ్లపల్లి జడ్పీఎస్ఎస్ హైస్కూల్‌లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. 'మన ఊరు – మన బడి' పథకంలో భాగంగా రూ. 42 లక్షల భారీ నిధులతో ప్రారంభించిన డైనింగ్ హాల్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. పాఠశాలలు ప్రారంభమై, తరగతులు మొదలైనా, కనీస భోజన వసతి లేక విద్యార్థులు తీవ్రఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం ప్రారంభమైన తరుణంలో, డైనింగ్ హాల్ అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు భోజనం చేయడానికి కూడా సరైన నీడ లేక ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్న సమయంలో భోజనం చేయడానికి కనీసం కూర్చోవడానికి ఒక గది కూడా లేదు. ఎండైనా, వర్షమైనా ఆరుబయటనే ఇబ్బందిపడుతూ తినాల్సి వస్తోంది, అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మౌలిక వసతులు కల్పిస్తామన్న అధికారుల మాటలు నీటిమూటలుగానే మిగిలిపోయాయని తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏండ్లు గడుస్తున్నా నిర్మాణం పూర్తి చేయకపోవడంపై తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారులు స్పందించి, తక్షణమే డైనింగ్ హాల్ పనులను పూర్తి చేసి విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించాలని పేరెంట్స్ కమిటీ డిమాండ్ చేస్తోంది.



# జ్ఞాన దీపాలను వెలిగిస్తున్న వనప్రేమి

**గ్రంథాలయానికి రూ. 5 వేల విలువైన పుస్తకాల విరాళం**

**కొత్తగూడ జూన్ 17 ప్రజాజ్యోతి** ప్రకృతిని ప్రాణప్రదంగా ప్రేమిస్తూ వనప్రేమిగా గుర్తింపు పొందిన శ్రీ పుల్సం సాంబయ్య గారు, తాజాగా జ్ఞానప్రేమి గా మారి అందరికీ ఆదర్శంగా నిలిచారు. మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం ఓటాయి గ్రామంలోని కోమురంభీమ్ అంబేద్కర్ గ్రంథాలయానికి సుమారు రూ. 5,000 విలువైన పుస్తకాలను ఆయన విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఒక మొక్కను నాటితే పర్యావరణం బాగుపడుతుంది, కానీ ఒక మంచి పుస్తకాన్ని దానం చేస్తే ఒక తరాన్నే మేల్కొల్పుతుంది అని పేర్కొన్నారు. సాంబయ్య గారు ప్రకృతికి, సమాజానికి చేస్తున్న మేలు అభినందనీయమని కొనియాడారు. పుస్తకం లేని ఇల్లు కిటికీలు లేని గది వంటిదని, అటువంటి కిటికీలను తెరిచి నేటి విద్యార్థుల్లో మేధస్సును పెంపొందించేందుకు ఆయన చేస్తున్న కృషి గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కార్యదర్శి బోడా రమేష్, గ్రామ ఉపసర్పంచ్ పెండల సారంగాపాణి, చిలుకమారి అజయ్, దశరథం తదితరులు సాంబయ్య గారి దాతృత్వాన్ని ప్రశంసించారు. ఆయన దానగుణం మరికొందరికిస్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు. గ్రంథాలయం మరింత అభివృద్ధి చెందడానికి, విద్యార్థులకు ఉపయోగపడే మరిన్ని పుస్తకాలను అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరుకుంటున్నామని ధనుసరి సాయికిరణ్ తెలిపారు.



# గుర్తూరు పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**తొర్రూరు, జూన్ 17 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు మండలం గుర్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కవిత బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య పాల్గొని విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి తిరుమలేష్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు ఆశీర్వచనాలు అందించి వారి విద్యాభ్యాసం విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు , విద్యాశాఖ అధికారుల సమక్షంలో ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎం అశోక్, ఎం రవీందర్, ఎంవీఎస్ ప్రసాద్, ఏ గౌతమ్, సిఆర్పిఎఫ్ రమేష్ పాల్గొన్నారు.



# యువ పర్వతారోహకుడు యశ్వంత్ ను అభినందించిన గుగులోత్ రవి ఐఏఎస్

**మరిపెడ,జూన్17(ప్రజా జ్యోతి):**యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ నాయక్ తన ఇటీవలి పర్వతారోహణ యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి గుగులోత్ రవి ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన పర్వతారోహణ ప్రయాణం,సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్ల గురించి ఆయనకు వివరించారు. యశ్వంత్ నాయక్ సాధించిన విజయాన్ని అభినందించిన గుగులోత్ రవి ఐఏఎస్, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి రాష్ట్రానికి,దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ సాహస క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా యశ్వంత్ నాయక్ మాట్లాడుతూ..గుగులోత్ రవి ఐఏఎస్ అందించిన ప్రోత్సాహం,మార్గదర్శనం, ఆశీర్వాదాలు తనకు ఎంతో విలువైనవని తెలిపారు. తన పర్వతారోహణ ప్రయాణాన్ని,ఇటీవలి విజయాన్ని ఆయనతో పంచుకోవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఈ ప్రోత్సాహం తనకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. గుగులోత్ రవి ఐఏఎస్ అందించిన మద్దతు,ప్రోత్సాహానికి తాను ఎల్లప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటానని యశ్వంత్ నాయక్ తెలిపారు. ఈ సమావేశం తన జీవితంలో చిరస్మరణీయమైన, స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచిపోతుందని అన్నారు.



## చైతన్యపురిలో పోలీస్ అభ్యర్థుల మహా ధర్నా

**హైదరాబాద్ :** పోలీస్ నియామకాల్లో వయోపరిమితి పెంపుతో పాటు పెండింగ్లో ఉన్న నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పోలీస్ అభ్యర్థుల జేఏసీ ఆధ్వర్యంలో చైతన్యపురిలో మహా ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పోలీస్ అభ్యర్థులు ఈ కార్యక్రమానికి హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, 19/20 పే స్కేల్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కానిస్టేబుల్ పోస్టులకు 36 సంవత్సరాలు, ఎస్ఐ పోస్టులకు 38 సంవత్సరాల వయోపరిమితి కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

## అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ ఉక్కుపాదం..!

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సాగిన ఇసుక దందా బట్టబయలు**

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ కొరడా ఝుళిపించింది. ఇందిరమ్మ ఇండ్లు, నేషనల్ హైవే పనుల పేరుతో అక్రమంగా కొనసాగుతున్న ఇసుక రవాణాపై మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించి మొత్తం 15 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుంది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజీ డి.ఎస్. చౌహన్, హైదరాబాద్ రూరల్ ఎస్పీ అశోక్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు యాలాల, తాండూర్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి అడ్డుకున్నారు. విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న డ్రైవర్లు, కూలీలు ట్రాక్టర్లను అక్కడికక్కడే వదిలేసి పరారయ్యారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో 9 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసిన అధికారులు, మిగిలిన వాహనాల యజమానులు, నిర్వాహకుల వివరాలను సేకరిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, నేషనల్ హైవే పనుల పేరుతో కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారని అధికారులు గుర్తించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. తాండూర్, యాలాల మండలాల్లో గత కొంతకాలంగా విస్తృతంగా కొనసాగుతున్న ఇసుక దందాపై విజిలెన్స్ శాఖ చేపట్టిన ఈ సడెన్ ఆపరేషన్తో ఇసుక మాఫియాలో కలకలం రేగింది. భవిష్యత్తులో కూడా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే

**గుడిసెలు వేసుకున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**హనుమకొండ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, లేకపోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగి ప్రభుత్వంపై తిరుగుబాటు అనివార్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. హనుమకొండ జిల్లా గుండ్లసింగారం భూపోరాట కేంద్రంలో నిర్మించిన "సురవరం సుధాకర్ రెడ్డి నగర్" సిపిఐ కార్యాలయాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భూములపై గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు జీవో 58 ప్రకారం పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలకు ఇప్పటికీ సొంత ఇల్లు లేదని, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా పేదల జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో అనేక ప్రాంతాల్లో భూపోరాటాలు నిర్వహించి గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది కమ్యూనిస్టు పార్టీలేనని, పాలకులు పేదల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్లే తెలంగాణ విముక్తి సాధ్యమైందని, ప్రజా హక్కుల పరిరక్షణలో కమ్యూనిస్టుల పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. గుండ్లసింగారం కాలనీవాసులు ఎంతో దీక్ష, పట్టుదలతో కాలనీ నిర్మించుకుని ఆదర్శంగా నిలిచారని అభినందించారు. కాలనీలో నివసిస్తున్న పేదలందరికీ ఇండ్ల పట్టాలు వచ్చేలా అధికారులతో, స్థానిక ఎమ్మెల్యేతో, అవసరమైతే ముఖ్యమంత్రితో కూడా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గుడిసెవాసుల హక్కుల సాధన కోసం సిపిఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కాలనీలో విద్యుత్, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్.ఏ. స్టాలిన్, జిల్లా నాయకులు, కాలనీ ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, వందలాది మంది కాలనీవాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసన సభా పతి..రైతుల మీద కేసులు పెట్టి జైలుకు పంపుతారా?

డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ :** అమ్మ పెట్టదు అడుక్కోనివ్వదు అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. హామీలను నెరవేర్చకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు అనంద్ అన్నారు. మర్పల్లి మండలం, తుమ్మలపల్లి గ్రామంలో అభివృద్ధిని అడ్డుకుంటున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రోడ్డు పక్కన గ్రామంలో గుంతలు ప్రభుత్వం పూల్చడం లేదు, ప్రజలు శ్రమదానం చేసి పూడ్చుకుంటామంటే కేసులు పెడతామంటుండ్రని అన్నారు. రైతులు పొలాలకు కంతతోవను సాఫ్ చేసుకుంటే వాళ్లను జైలుకు పంపిస్తాం అంటుండు. యధా రాజా తథా ప్రజా అన్నట్టు.. రైతుల విషయంలో రేవంత్ రెడ్డి గారు ఏది చేస్తుందో స్పీకర్ గారు దాన్ని ఆచరిస్తున్నారు. తుమ్మలపల్లి లో బిఆర్ఎస్ సర్పంచి ఉన్నాడని కక్షగట్టి ఈ విధంగా చేస్తున్నారని ఆరోపించారు.

## పెళ్లిళ్ల సీజన్ స్టార్ట్.... వేలాది కళ్యాణాలు...

**హైదరాబాద్ :** అధిక జ్యేష్ఠ మాసం కారణంగా నిలిచిపోయిన శుభకార్యాలకు బ్రేక్ పడింది. నిజ జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి తిథి ప్రారంభం కావడంతో, జులై 12వ తేదీ వరకు వరుసగా అత్యంత బలమైన సుముహూర్తాలు ఉన్నాయని ప్రముఖ వేద పండితులు స్పష్టం చేస్తున్నారు. ఈ సుదీర్ఘ విరామం తర్వాత వస్తున్న ముహూర్తాలు కావడంతో ప్రతీ రోజూ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ముహూర్తాల సీజన్ జూన్ నెల రెండో సగం నుంచి ప్రారంభమై, జులై రెండో వారం వరకు నాన్-స్టాప్గా సాగనుంది. వేద పండితుల పంచాంగ గణనం ప్రకారం జూన్ నెలలో అత్యధికంగా ముహూర్తాలు అందుబాటులో ఉన్నాయి. జూన్ 16, 17, 19, 20, 21, 22, 24, 25, 26, 27, 28 తేదీల్లో వరుసగా కల్యాణ ఘడియలు ఉన్నాయి. అలాగే జులై నెల ప్రారంభంలోనూ మంచి రోజులు కుదిరాయి. జులై 1, 6, 7, 9, 10, 11 తేదీల్లో వివాహాలు నిశ్చయించుకోవడానికి, లగ్న పత్రికలు రాసుకోవడానికి అత్యంత అనుకూలమైన రోజులుగా పండితులు నిర్ణయించారు.కేవలం పెళ్లిళ్లే కాదు.. గృహప్రవేశాలు, శంకుస్థాపనలకూ ఇదే మంచి సమయంఈ ముహూర్తాల సీజన్ కేవలం వివాహాలకే పరిమితం కావడం లేదు. కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టేందుకు చూస్తున్న వారికి నూతన గృహ ప్రవేశాలు చేయడానికి, కొత్త వ్యాపారాలు లేదా నూతన కట్టడాలకు శంకుస్థాపనలు నిర్వహించడానికి ఈ కాలం అత్యంత శ్రేష్ఠమైనదిగా భావిస్తున్నారు. అంతేకాకుండా, పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు, ప్రతిష్ఠాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ఇదే కాలంలో భారీ ఎత్తున చేపట్టేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, మంగళకర వాతావరణం నెలకొంది.వరుస ముహూర్తాల నేపథ్యంలో మార్కెట్లలో వ్యాపారాలు ఒక్కసారిగా జోరందుకున్నాయి.

## సింగారం ప్రభుత్వ పాఠశాలలో అనుమతి లేకుండా టేకు చెట్ల నరికివేత.

-కలప స్వాధీనం చేసుకున్న అటవీ శాఖ అధికారులు.



**బయ్యారం,,జూన్ 17. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారం ఎంపి యుపిఎస్ పాఠశాలనందు ప్రధానోపాధ్యాయుడు శంకర్ సంబంధిత అధికారుల అనుమతి లేకుండా టేకు చెట్లను నరికి కార్పెంటర్ ఇంటికి తరలించారు.ఈ విషయం గ్రామస్తులకు తెలియడంతో బయ్యారం ఫారెస్ట్ రేంజర్ రవి కిరణ్ కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అటవి శాఖ అధికారులు పాఠశాలలో టేకు చెట్లు నరికిన ప్రదేశాన్ని పరిశీలించి పాఠశాల హెచ్ఎం ను విచారించారు.విచారణ అనంతరం గంధంపల్లి గ్రామంలో కార్పెంటర్ ఇంట్లో నిలువ ఉంచిన టేకు కలపను సీజ్ చేసి డిపోకు తరలించనున్నట్లు డిఆర్ఓ రమాదేవి తెలిపారు.డిఆర్ఓ వెంట బీట్ అధికారి తార ఉన్నారు.

## గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ వినతిపత్రం అందజేత.



**బయ్యారం,,జూన్ 17. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ ధర్మాపురం రెవిన్యూ పరిధిలోని అర్హులైన గిరిజనేతర కుటుంబాలకు భూ పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ కలెక్టర్ తో మాట్లాడుతూ గ్రామ పరిధిలో అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 80 గిరిజనేతర కుటుంబాలకు ఇప్పటివరకు భూ హక్కుల పత్రాలు మంజూరు కాలేదని,అర్హులైన ప్రతి గిరిజనేతర కుటుంబానికి చట్టబద్ధంగా పట్టాలు మంజూరు చేసి,ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన అదనపు కలెక్టర్ సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని ఈ విషయమై సంబంధిత అధికారులతో పాటు ఆర్డీవోతో మాట్లాడి అతి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు గట్టు శ్రీనివాస్,చింతనూరి భాస్కర్,పెనుగొండ పుల్లయ్య,సుంకార రామకృష్ణ,దేవినేని రాము,చల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహపురం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణి చేసిన ఎంపిడివో.



**బయ్యారం,,జూన్ 17. ప్రజా జ్యోతి** వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో బయ్యారం మండలం లక్ష్మీనరసింహపురం ప్రభుత్వ పాఠశాలను ఎంపీడీవో దీపిక సందర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పానుగోతు వెంకన్న ఆధ్వర్యంలో ఎంపీడీవో దీపిక చేతుల మీదుగా ఒకటో తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ ఎంపీడీవో చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందించారు.అనంతరం పాఠశాలను సందర్శించి ప్రహరీ గోడ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని పిల్లలకు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేదే నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందుతున్న బెనిఫిట్స్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్,లక్ష్మీ,ఉప్పలయ్య,పంచాయతీ సెక్రటరీ,అంగన్వాడి టీచర్స్ సునీత, విజయ,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ లాంటి ఒడి.. "అంగన్వాడీ బడి"

సర్పంచ్ మాదరి ప్రశాంత్..

పిల్లలకు పౌష్టికమైన ఆహారం అందించాలి. లిఅంగన్వాడి టీచర్ గుర్రాల రేణుకను అభినందించిన పలువురు నేతలు .



**నెల్లికుదురు, జూన్ 17, (ప్రజా జ్యోతి):** అమ్మ ఒడి లాంటిదిఅంగన్వాడీ బడి అని స్థానిక సర్పంచ్ మాదరి ప్రశాంత్ అన్నారు. బుధవారం మండలంలోని శ్రీరామగిరి గ్రామ శివారు సున్నపురాళ్ల తండా లో నూతనంగా ఏర్పాటు చేయబడిన అంగన్వాడి సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాధరి ప్రశాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రాథమిక విద్య ప్రోత్సహిస్తూ అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడానికి కృతనిశ్చా యంతో ఉందన్నారు. అంగన్వాడి సెంటర్లో సుచి శుభ్రత ప్రతిరోజు పాటిం చాలని, గర్భిణీ స్త్రీల పట్ల పౌష్టిక ఆహారం అందిం చడంలో ఎలాంటి అవకత వకలకు పాల్పడకూడదని సూచించారు. ఈ సందర్భం గా అంగన్వాడి కేంద్రంలో సుదీర్ఘంగా పనిచేసిన టీచర్ రేణుక సేవలు వినియోగిం చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ నీరజ, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్. రామాలయ కమిటీ ట్రస్ట్ చైర్మన్ గొల్లపల్లి.యాదగిరి. అంగన్వాడీ టీచర్లు సృజన సుజిత, కనకధారా,ఇందిరా అరుణ, పాల్గొనగా గ్రామస్తులు చీమకుర్తి శ్రీనివాస్ గుర్రాల వెంకన్న నోముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్య మహాసభల్లో శ్రీనివాస్ కి సన్మానం



**తొర్రూరు, జూన్ 17 ( ప్రజా జ్యోతి )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి ( రాజమహేంద్రవరం) లో గల గ్లోబల్ యూనివర్సిటీ, లో చైతన్య సరస్వతి శ్రీ శ్రీ కళా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల ఏడవ ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు భాషా సంస్కృతి వైభవం, సాహిత్యం కలలు తెలుగు సాంప్రదాయాలతో కూడిన కార్య క్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కవి మహానగరం రిపోర్టర్ నాల్లం శ్రీనివాస్ పాల్గొన్నందుకు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ చైర్మన్ కేవీపీ సత్యనారాయణ ( చైతన్య ) రాజు, శ్రీ శ్రీ కళావేదిక ఫౌండర్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్, ఉత్తమ సాహితీవేత్తగా మెమొంటోను అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ముసుగు శ్రీనివాస్, ఈనాడు సాహిత్యం పేజీ నిర్వాహకులు ఎర్ర ప్రగడ తెలుగు యూనివర్సిటీ హైదరాబాద్, గౌరీ శంకర్, కూడా చైర్మన్ గండి కృష్ణ, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ టీ పార్థసారథి తో పాటు సుమారు వెయ్యిమంది కవులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య..

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ..

ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి..



**కేసముద్రం,జూన్17 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నాడు కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం స్టేషన్ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం బందెల రాజు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం బ్రహ్మ నాగేశ్వరరావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న విద్యను సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారి ఉజ్వల భవిష్యత్తు బలమైన పునాది వేయాలని కోరారు. ప్రతిభవంతులైన ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,కౌన్సిలర్లు ధారావత్ కిషోర్,తరాల వీరేష్ యాదవ్,కాత్రేవుల హరి కృష్ణ,గంగుల శ్రీనివాస్, డాక్టర్ కొమ్ము రాజేందర్, విజయ్ చందర్,మధుగిరి సదయ్య, సురేష్, కల్లూరి శ్రీనివాసులు, భద్ర సింగ్, ఆకుల మధు, సత్యనారాయణ, చిలుక నాగయ్య, లక్ష్మీ కుమారి, కృష్ణవేణి, శ్రీవిద్య, యాదగిరి, శ్రీనివాస్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సినిమా సుమన్ వ్యక్తిత్వం చాలాగొప్పది...

హీరో సుమన్ ని మా మహబూబాబాద్ జిల్లాకు తరుచుగా రావాలి..

మొగుళ్ళబుచ్చిబాబు సాదరంగా ఆహ్వానం....



**మహబూబాబాద్,జూన్,17,(ప్రజాజ్యోతి),**అమెరికాలో మన తెలుగు అమెరికన్ అసోసియేషన్ రెండవ కన్వెన్షన్ కోసం వచ్చిన తెలుగు సినిమా హీరో సుమన్ ని మొగుళ్ళ బుచ్చిబాబు సాదరంగా ఆహ్వానించారు. వారికి సరైన హోటల్ సౌకర్యాలు కల్పించి, డిన్నర్ ఏర్పాటు చేశారు.ఆ తర్వాత సుమన్ ద్వారా పలు సంఘాల నేతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడించారు.సుమన్ వ్యక్తిత్వం చాలాగొప్పదని అందరికి ఆదర్శవంతమని ,మా మహబూబాబాద్ జిల్లాకు తరుచుగా రావాలని కోరారు.

## నూకల నరేష్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్

జయంతి సందర్భంగా ఘన నివాళులు



**మరిపెడ,జూన్17(ప్రజాజ్యోతి):** ప్రముఖ ప్రజానాయకుడు నూకల నరేష్ రెడ్డి జయంతి సందర్భంగా మరిపెడలో ఆయన విగ్రహానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూకల నరేష్ రెడ్డి ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి, ప్రజల పట్ల చూపిన సేవాభావం నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.వారి ఆశయాలను కొనసాగించడం ద్వారానే వారికినిజమైననివాళిఅర్పించినవారమవుతామని అన్నారు.అనంతరం పలువురు నాయకులు నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,మాజీ సర్పంచ్ పాంగోత్ రాంలాల్,జిల్లా మైనారిటీ నాయకుడు అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-14-38, Yadavanagar, Hanmakonda, Warangal District-506001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35559 Ph.No. 9440231967